## కథ

కొల్లూరి సోమశంకర్

**"సార్, మీ దోస్తు రాఘవ ఈ మధ్య మా కొట్టుకు రావటం లేదేం?" అడిగాడు రాకేష్.**

**"హైపర్‌మార్కెట్ వచ్చిందిగా. చాలామంది అక్కడే కొంటున్నారు" అన్నాన్నేను.**

**"వారిలాగానే మేం కూడా సరుకులను శుభ్రంగా పాకింగ్ చేస్తున్నాం. హోం డెలివరీ చేస్తున్నాం. అయినా ఈ మధ్య బేరాలు తగ్గుతున్నాయి" వాపోయాడు రామ్‌లాల్.**

**"పేరున్న ప్రతిపెద్ద కంపెనీవాళ్లు చిల్లర వ్యాపారంలోకి వచ్చేస్తుంటే, మాలాంటి చిన్న వ్యాపారులు పోటీ పడలేకపోతున్నారు. కొన్ని రోజులైతే మేం షాపు మూసేయాల్సొస్తుంది" అన్నాడు రాకేష్.**




# కొట్టు కనబడుటలేదు

**క్యూ** అసలేమాత్రమూ ముందుకు కదలట్లేదు. లైన్లో ఉన్నవాళ్లు ఒకరినొకరు తోసుకుంటున్నారు. తిట్టుకుంటున్నారు. అదేమీ కొత్తసినిమా టికెట్లకోసం కాదు. నేనేమీ కాలేజీ కుర్రాడినీ కాదు. ఈ క్యూలో వున్నవాళ్లంతా కొత్తగా ప్రారంభించిన ఓ అంతర్జాతీయ హైపర్‌మార్కెట్లో సభ్యత్వంకోసం అప్లికేషన్ తీసుకోవడానికి నిల్చున్నారు. సభ్యత్వం పొందిన వారికి ప్రత్యేక డిస్కౌంట్లుంటాయట! ఓ గంట తర్వాత నా వంతు వచ్చింది. మా బాస్‌కోసం ఓ అప్లికేషను తీసుకుని బయటపడ్డాను. ఇల్లు చేరేసరికి పదయ్యింది. పిల్లలు నిద్రపోతున్నారు. ఆలస్యమెందుకని మా ఆవిడ సరిత అడిగితే, జరిగినదంతా చెప్పాను.

"సరుకులు చవకగా దొరుకుతాయని నాచారం నుంచి హబ్సిగూడ వరకూ వస్తారా మీ బాసువాళ్లు?"

"అంతేగా మరి! కూరగాయలైతే మరీ చవకట. అందుకే గంటలకొద్దీ క్యూలో నిలబడుతున్నారు జనాలు..."

"తాజాకూరలు చవకగా దొరికితే ఆ మాత్రం నిలుచుంటార్లెండి. మన కాలనీ చివర్లోని కూరగాయల కొట్లో రేట్లు మండిపోతున్నాయి. వాళ్ల ఆగడాలు ఆగాలంటే ఇలాంటి హైపర్‌మార్కెట్లు మరిన్ని రావాలి..."

సంభాషణను పొడిగించడం ఇష్టంలేని నేను మౌనంగా ఉండిపోయాను.

భోజనాలు ముగించి నిద్రకుపక్రమించాం.

తర్వాత వారం రోజుల్లోనే ఓ కార్పొరేట్ సంస్థ మా కాలనీ చివర ఓ హైపర్‌మార్కెట్ శాఖను ప్రారంభించింది.

* * *

"కూరలమ్మా, కూరలు! టమాటాలు, వంకాయలు, బెండకాయలు..." అంటూ కూరలమ్మి లక్ష్మి మా ఇంటిముందు ఆగింది. ఆ రోజు క్రిస్టమస్ కావడంతో నేను ఇంట్లోనే వున్నాను.

సరిత బయటికి నడిచింది. కూరల్ని చూస్తూ "టమాటాలెంత?" అడిగింది.

"కిలో ఏడు రూపాయలమ్మా"

"చాలా ఎక్కువ చెబుతున్నావు. పైగా కాస్త వదలినట్లున్నాయి..."

"పొద్దుగాల నుండి ఎండల తిరుగుతున్నాగదమ్మా, అందుకే గట్లున్నయ్. అయినా ఒక్క పుచ్చుకూడా లేదమ్మా"

ఇంతలో మా పైపోర్షన్లో ఉండే కమల హైపర్ మార్కెట్లోంచి కూరలు కొనుక్కొచ్చింది. ఆమె భర్త రాఘవ నా బాల్యమిత్రుడు.

"ఎందుకు సరితా, అంత రేటు పెట్టి వదలిపోయిన కూరలు కొనడం? హైపర్‌మార్కెట్లో తాజాకూరలు తక్కువ ధరకే కొనుక్కోవచ్చు.. పైగా కాసేపు ఏసీలోనూ వుండొచ్చు"అని మా ఆవిడతో అంది.

"గదేందమ్మా? పద్దరేటు మీద ఓ రూపాయెక్కువ వేస్తున్న అంతే! మీ ఇళ్లదాకా కూరలు తెచ్చి అమ్మినందుకు నాకా మాత్రం గిట్టుబాటు గావద్దా?"

కమల మూతి తిప్పుకుని లోపలికెళ్లింది. సరిత కూరలు తీసుకుని, డబ్బులిచ్చి లక్ష్మిని పంపించేసింది.

"కాలనీవాసులంతా హైపర్‌మార్కెట్లోనే కొంటున్నారు. మరి మనమో... ఇంకా బండిమీదే కూరలు కొంటున్నాం. సరుకులు వీధి చివరి 'జైమాతాజీ' కొట్లోనే కొంటున్నాం! ఎప్పుడండీ మనం హైపర్‌మార్కెట్టుకు మారడం?" అడిగింది సరిత లోపలికొచ్చాక.

"మా హైపర్ మార్కెట్లో కొనండి, మీ నెలవారీ ఖర్చు అదా చేసుకోండి" అనే ప్రచారపుమాయలో పడిపోయింది నా శ్రీమతి.

***

రెండు నెలలు గడిచాయి. ఓ రోజు సాయంత్రం ఏవో సరుకులు తెచ్చుకుందామని కొట్టుకెళ్లాను. లక్ష్మి, ఆమె ఆరేళ్ల కొడుకు శీను అక్కడున్నారు.

"అన్నా, ఈ పెద్దపెద్ద దుకాణాలు వచ్చినాక, నా బండి మీద కూరలు కొనడం బంద్ జేసిండ్రు. ఏ రోజుకారోజు కమాయించే నా అసుంటోళ్లకు చానా కష్టమవుతోంది. ఓ పావుకిలో నూకలియ్యరాదే. ఓ వారంల పైసలిచ్చేస్త"

"కుదరదమ్మా... అరువులేదు" అన్నాడు రాకేష్ తమ్ముడు రాంలాల్. రాకేష్ ఆలోచనలో పడ్డాడు. లక్ష్మి అతణ్ణి బతిమాలసాగింది. ఓ బ్రెడ్‌పాకెట్‌ను నా ఖాతాలో రాయించి, శీనుగాడి చేతిలో పెట్టాను. ఏమనుకున్నాడో ఏమో...

"రాంలాల్ దే దేనా" అని చెప్పి నా వద్దు చూడసాగాడు రాకేష్. లక్ష్మికి కావాల్సిన సరుకులిచ్చి, ఖాతాపుస్తకంలో రాసుకున్నాడు రామ్‌లాల్.

"సార్, మీ దోస్తు రాఘవ ఈ మధ్య మా కొట్టుకు రావటం లేదేం?" అడిగాడు రాకేష్.

"హైపర్‌మార్కెట్ వచ్చిందిగా. చాలామంది అక్కడే కొంటున్నారు" అన్నాన్నేను.

"వారిలాగానే మేం కూడా సరుకులను శుభ్రంగా పాకింగ్ చేస్తున్నాం. హోం డెలివరీ చేస్తున్నాం. అయినా ఈ మధ్య బేరాలు తగ్గుతున్నాయి" వాపోయాడు రామ్‌లాల్.

"పేరున్న ప్రతిపెద్ద కంపెనీవాళ్లూ చిల్లర వ్యాపారంలోకి వచ్చేస్తుంటే, మాలాంటి చిన్న వ్యాపారులు పోటీ పడలేకపోతున్నారు. కొన్ని రోజులైతే మేం షాపు మూసేయాల్సొస్తుంది" అన్నాడు రాకేష్.

పేద, మధ్యతరగతి వర్గాలవారికీ, చిల్లర వ్యాపారులకూ మధ్య వుండే పరస్పరాధారమైన సంబంధం వేగంగా ఛిద్రమవడాన్ని జీర్ణించుకోవడానికి ప్రయత్నిస్తూ ఇల్లు చేరాను.

***

మర్నాడు ఆదివారం! స్నానం చేశాక పిల్లలకు చదువు చెప్పాను. కాసేపయ్యాక రాఘవ వచ్చాడు. కబుర్లు చెప్పసాగాడు.

"ఒరే, పొద్దున్నే ఆరుగంటలకల్లా వెళ్లి లైన్లో నిల్చున్నాను. లోపలికెళ్లేసరికే ఏడైంది. కావాల్సిన సరుకులు తీసుకున్నాను. కూరలన్నీ అరకిలో ప్యాకింగులే. పావుకిలో కావాలన్నా ఇవ్వట్లేదు. అవసరంలేకపోయినా అరకిలో కొనాల్సొచ్చింది. అయితేనేం ఓ పెప్సీ ఫ్రీగా ఇచ్చారు..."

"అయినా నీకంత క్రేజు ఎందుకురా? శుభ్రంగా మన రాకేష్ కొట్టులోనే కొనుక్కోవచ్చుగా? ఇక్కడైతే నీకు కావాల్సిన పావుకిలోలే తీసుకోవచ్చు"

"హైపర్‌మార్కెట్లో షాపింగ్ చేయడం ఓ హోదా తెలుసా? పైగా డబ్బు ఆదా..."

"ఒరే, ఈ లాభం తాత్కాలికం! విదేశీ బహుళజాతి సంస్థలు, దేశీయ కార్పొరేట్ సంస్థలు రిటైల్ వర్తక రంగంలోకి రావడంలో ఓ వ్యూహం వుంది. వాళ్లు రైతుల దగ్గర్నుంచి, ఫ్యాక్టరీల నుంచి సరుకులు నేరుగా కొనేస్తారు. కొన్నాళ్లపాటు తక్కువ ధరలకు సరుకులను అమ్ముతారు. మనం అలవాటు పడ్డాక, వాళ్ల రేటుకే మనం కొనుక్కునేలా చేస్తారు"

"నువ్వెప్పుడూ ఇంతేరా. కొత్తప్రయత్నాలను విమర్శిస్తూనే వుంటావు"

వాకింగ్‌టైమ్ అవడంతో, టీవీ కట్టేసి బయల్దేరాను. కాస్త చీకటి పడ్డాక ఇంటికొస్తూ హైపర్‌మార్కెట్ మీదుగా నడుస్తున్నాను. ఇంతలో ఎక్కడినుంచో ఓ రాయివచ్చి హైపర్‌మార్కెట్ గాజు తలుపుకు తగిలింది. వెంటనే ఉద్యోగులు కొందరు బయటికొచ్చి చూశారు. కానీ ఆ రాయి విసిరింది ఎవరో తెలియలేదు.



"కాదురా, ఈ కొత్త ప్రయత్నాలు అందరి మంచికైతే నాకేం అభ్యంతరం లేదు. కానీ వీటివెనుక స్వలాభం వుంది. సమాజంలోని అవ్యవస్థీకృతరంగంలోని వ్యాపారులను దెబ్బతీసే లక్ష్యం వుంది"

"ఏమోరా... ఇవన్నీ నేను ఆలోచించలేదు"

"అదే మనం చేసే పొరబాటు! ప్రచారాల హోరులో పడిపోతాం. మహానగరాలలో 'వాల్-మార్ట్'లాంటి అంతర్జాతీయ సంస్థలు, పట్టణాలలో దేశీయ కార్పొరేట్ సంస్థలు వచ్చేస్తే మన స్థాయి పెరిగిందని అపోహపడతాం. ఇలాంటి హైపర్‌మార్కెట్లో షాపింగ్ ఓ ఉన్మాదంగా మారింది"

"నువ్వు ఏమైనా చెప్పు, ఈ హైపర్ మార్కెట్ వచ్చాక, నాకు చాలా సుఖంగా వుంది" అంటూ వెళ్లిపోయాడు రాఘవ.

***

మరో మూడు నెలలు గడిచాయి. రకరకాల స్కీములతో ప్రజలను ఆకర్షిస్తోంది హైపర్‌మార్కెట్. లక్ష్మి కూరల బండి ఏమైందో ఎవరికీ తెలియదు. జైమాతాజీ కొట్టు మూతబడింది. రాకేష్ కొట్టుల్లాంటివి నగరంలో కనుమరుగయ్యాయి. రాంలాల్ హైపర్‌మార్కెట్లోనే ఉద్యోగం చూసుకున్నాడు. మా కాలనీ వాళ్లకిప్పుడు హైపర్‌మార్కెట్ తప్ప మరో గత్యంతరం లేదు. అక్కడ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పప్పులు, నూనెలు, చింతపండు, ఉల్లిపాయలు... ఒకటేంటి అన్ని నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటాయి.

ఓ రోజు సాయంత్రం, "ఏంటండీ ఈ విపరీతం? రెండునెలల కిందటి వరకూ చౌకగానే ఇచ్చారు. ఈమధ్య ఇంతలా రేట్లు పెంచేశారేంటి? ఆఖరికి పచ్చిపులుసు చేసుకోవాలన్నా కష్టంగానే వుంది. ఏదీ కొనేట్లు లేదు. తినేట్లూ లేదు" అంటూ నిట్టూర్చింది సరిత.

"ఇలాంటి పెద్దపెద్ద సంస్థలు 'ఆన్‌లైన్ ట్రేడింగ్' పేరుతో రైతులనుంచి సరుకులను నేరుగా కొనేస్తాయి. పంట వేసిన నాడే అమ్మకం జరిగిపోతుంది. బయట ఇంకెక్కడా సరుకు దొరకదు. పైగా పోటీ ఎటూ లేదు. కనుక వాళ్లకు ఇష్టం వచ్చిన రేటుకే అమ్ముతారు" చెప్పాను నేను.

"కూరలమ్మిని, ఖాతాకొట్టును పోగొట్టుకున్నాం! ఇప్పుడు హైపర్‌మార్కెట్లో అడుగుపెట్టలేకపోతున్నాం. మన పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది" నిష్ఠూరంగా అంది సరిత.

"మనమేకాదు. అందరం ఇలాగే వున్నాం. బడ్జెట్టును బ్యాలన్స్ చేయడం కష్టమవుతోందని రాఘవ గోలపెడుతున్నాడు. కేవలం ఆర్థికపరమైన లాభాలను దృష్టిలో పెట్టుకుని, మానవ సంబంధాలను నిర్లక్ష్యం చేశాం. దాని ఫలితమే ఇది. ఇది మన స్వయంకృతం!" అని చెప్పి వార్తలకోసం టీవీ ఆన్ చేశాను.

'ధరల శరాఘాతం'అంటూ ఓ ప్రత్యేక వార్తాకథనాన్ని ప్రసారం చేస్తోందా ఛానల్. ధరలు విపరీతంగా పెరగడంతో చివరికి ప్రభుత్వంలో చలనం వచ్చిందనీ, నగరంలోని అన్ని ప్రముఖ హైపర్ మార్కెట్‌ల గిడ్డంగులపైన దాడులు చేసిందనీ, నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వలు చాలా దొరికాయనీ వార్తల సారాంశం!

ఆ వార్తాంశాన్ని చూడగానే నా శ్రీమతికి మతిపోయింది. "ఎంత మోసం? కడుపు రగిలిపోతోంది"అంది.

వాకింగ్‌టైమ్ అవడంతో, టీవీ కట్టేసి బయల్దేరాను. కాస్త చీకటి పడ్డాక ఇంటికొస్తూ హైపర్‌మార్కెట్ మీదుగా నడుస్తున్నాను. ఇంతలో ఎక్కడినుంచో ఓ రాయివచ్చి హైపర్‌మార్కెట్ గాజు తలుపుకు తగిలింది. వెంటనే ఉద్యోగులు కొందరు బయటికొచ్చి చూశారు. కానీ ఆ రాయి విసిరింది ఎవరో తెలియలేదు. అది చాలా చిన్న రాయి కావడంతో పెద్దగా నష్టమేమీ కాలేదు. ఎవరికీ గాయాలు కాలేదు. గాజు తలుపు మీద ఓ చిన్న పగులు ఏర్పడింది అంతే!

ఆ రాయి విసిరింది లక్ష్మి కొడుకు శీను అని నాకు తెలుసు. వాడు చేసింది తప్పే! కానీ తమ జీవనాధారాన్ని నాశనం చేసిన వాళ్లమీద చేతనైన నిరసన తెలపడం వాడి ఉద్దేశ్యమేమో!